# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుధీర్ఘ సమీక్ష

## డివిజన్ల వారీగా వివరాలు ఆరా తీసిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపై కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సుధీర్ఘ సమీక్ష జరిపారు.నగరపాలక సంస్థ కార్యాలయంలోన కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం మున్సిపల్ అధికారులతో సమావేశమైన డివిజన్ వారిగా వార్డు ఆఫీసర్లకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంత మందిని అర్హులుగా గుర్తించారు, ఎన్ని కుటుంబాలకు మంజూరి పత్రాలు ఇచ్చారు. ఎంత మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారో ఆరా తీశారు. ఇంటి స్థలం ఉండి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర దిలీప్‌కుమార్, డీయంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజశ్రీ, తహసీల్దార్లు బాలరాజు, విజయ్‌కాంత్ పాల్గొన్నారు.


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




# రైతుల ఖాతాల్లో.. రూ.260.80 కోట్లు జమ



## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినావ్ తెలిపారు. రైతు భరోసా నిధుల జమ ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుందన్నారు. సోమవారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం రూ.260.80కోట్ల రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు.జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,85,116 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా నిధులు చేరాయని వివరించారు.మిగిలిన అతి కొద్దిమంది రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు.రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు,వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు.పెట్టుబడి భారం తగ్గడం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట పనుల ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సి.హెచ్.లక్ష్మి సర్వే నెంబర్ 80లో 2 ఎకరాల భూమి 1994లో ప్రభుత్వం కేటాయించిందని, దీనికి రైతు బంధు, పట్టా పుస్తకం రాలేదని, తనకు రైతు భరోసా ఇప్పించాలని, భూ పట్టా హక్కులను భూ భారతి ఆన్ లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ రామగిరికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన ఎం. సదయ్య సర్వే నెంబర్ 47 గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని సాగులో ఉంటున్న మాకు మోకా సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ మంథని కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కమాన్ పూర్ మండలం సబ్బితం గ్రామానికి చెందిన పులిపాక చుక్కమ్మ తన భర్త చనిపోయాడని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పి.డీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన కే.రాజయ్య తమ గ్రామంలో ఉన్న తన భూమిలో నూతన బోర్ వెల్ వేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా భూగర్భ జలాల అధికారిక రాస్తూ పరిశీలించి వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ దందాలకు అధికారులే కాపలా?

## జోరుగా ఇటు ఇసుక.. అటు మొరం దోపిడీ

## రాత్రి అయితే చాలు.. ఈ మాఫీయాకు పండుగే

**ప్రజా పక్షం / మెట్ పల్లి :** మెట్ పల్లి డివిజన్ పరిధిలో మాల్లాపూర్, ఇబ్రహీం పట్నం, గోదావారి పరివాహక ప్రాంతాలు నుండి, మెట్ పల్లి మండలం వాగు పరిసర ప్రాంతాలైన ఆత్మకూరు, ఆత్మనగర్, జగ్గాసాగర్, రామలచ్చక్క పేట్ , విట్టంపేట్ , గ్రామ నుండి జోరుగా ఇసుక రవాణా జరుగుతుంది. ప్రతి రోజు ఇసుక రవాణా యథేచ్ఛగా జరుగుతున్నా సంబంధిత అధికారులు సైతం అటు వైపు కన్నెత్తి చూడటం లేదనే ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా దారుడు గ్రామల నుండి తరలించి మెట్ పల్లి పట్టణానికి ఒక్క ట్రాక్టర్ ఇసుక ను 6000, రూపాయిలు వరకు విక్రయిస్తున్నారు. ఇంత దర్జాగా ఇసుక రవాణా అధికారులకు తెలియకుండానే జరుగుతందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణాకు అధికారులే దగ్గరుండి నడిపిస్తున్నారు..అని గ్రామాల్లో పలువురు ఆరోపణలు చేస్తున్నారు..

**రాత్రికి... రాత్రే ఖనిజ సంపద మొరం తరలింపు..!**

ప్రభుత్వ భూమి అయినా.. పట్టా భూమి అయినా.. నిబంధనలనేవి అందరికీ సమానమే నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులే అక్రమార్కులకు అండగా నిలిస్తే ఎలా..? మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామం శివారు జాతీయ రహదారికి కూత వేటు దూరంలో ఆనుకొని ఉన్న కుందేల గుట్ట, వెంకట్రావు పేట్ ఏరియా శివారులో మైసమ్మ గుట్ట నుండి ట్రాక్టర్ లతో మొరం మెట్ పల్లి పట్టణంలో పలు వెంచర్లకు తరలిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్ మొరం 1000 రూపాయిలు పై విక్రయిస్తున్నారు. మొరం తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నా, అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తోంది అని ఆరోపణలు వెల్లుతున్నాయి. సమాచారం ఇచ్చేది ప్రజలైతే , ఆ సమచారాన్ని మాఫీయాకు చేరవేసేది అధికారులే అనే అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మెట్ పల్లి డివిజన్ పరిధిలో జరుగుతున్న ఈ ఖనిజ దోపిడీ పై అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టర్ ఎన్ఎస్‌పిసి 2025 పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్ఎస్‌పిసి) 2025 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. 'హారిట్ ద వే ఆఫ్ లైఫ్' అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్ఎస్‌పిసి పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి (పిఎస్‌జి) నిర్వహిస్తోందని తెలిపారు. ఈ పోటీకి కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఉండడంతో పాటు జులై 1 నుంచి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఆగస్టు 30న ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. 1వ తరగతి నుంచి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహించబడుతుందని, ఎకోమిత్రం ఆప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. హిందీ, ఇంగ్లీష్, మరిన్ని బాషలలో క్విజ్ లభ్యమవుతుందని, రిజిస్ట్రేషన్ ఫీజు లేదన్నారు. మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న , వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. అన్ని విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విధ్యార్థులను ఈ పోటీలకు ప్రోత్సహించాలన్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించబడుతుందని, 1 నుంచి 5వ, 6 నుంచి 8వ, 9 నుంచి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విధ్యార్థులు, ఇతరులు, సామాన్య పౌరులు పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలో పాల్గొన్న ప్రతి విధ్యార్థికి ఇ సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యాసంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే నూతన రోడ్లు

పెద్దపల్లి ఎమ్మెల్యే
చింతకుంట విజయరమణరావు



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ఎలిగేడు మండల కేంద్రం నుండి గర్రెపల్లి వరకు 6 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే డబల్ రోడ్డు పనులకు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయర మణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే విజయర మణ రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించడం జరుగుతుం దని ఎలిగేడు నుండి సుల్తాన్ పూర్ వరకు గర్రెపల్లి రోడ్డు వైపుగా రూపాయలు 6 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాయ మాట లతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విజయరమణ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకున్నాం అలాగే త్వరలోనే సుగ్గం పల్లి నుండి ముప్పిరితోట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపిం చడం జరిగింది. నియోజకవర్గంలో ఏడా ది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తాం అని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చే స్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభు త్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యా ల సంతోష్ రావు, అర్షణాలి వెంకటేశ్వర్ రావు, కోర కంటి వెంకట్శ్వర్ రావు, నర్సరీ సుధాకర్రెడ్డి, రమేష్ బాబు, బుర్ర సత్యం, సత్యనారాయణ, రమేష్, తిరు పతి, రాంచంద్రం రెడ్డి,,కాంగ్రెస్ నాయకులు, కార్యక ర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

ప్రజాపక్షం/ వేములవాడ: వేములవాడ శాసనస భ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలంటూ ఆదివారం హైదరాబాద్ గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహా రాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ను వేములవాడ నియోజకవర్గ మున్నూరు కాపు నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఆమె సానుకూ లంగా స్పందించి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తా నని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూరగా యల కొమురయ్య, చెలకల తిరుపతి, ఇప్ప పూల అజయ్, బొందిల మహేష్, కరుణాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పంటల దిగుబడికి మట్టి పరీక్షలు తప్పనిసరి



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : వ్యవసాయ విస్తరణ అధికారి రవితేజనాణ్యమైన పంటల దిగుబడి కి మట్టి పరీక్షలు తప్పనిసరిగా చేపించాలని వ్యవ సాయ విస్తరణ అధికారి రవితేజ అన్నారు. సోమ వారం సుల్తానాబాద్ మండలం లోని మియాపూర్ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మియాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో రైతుల భూములలో మట్టి నమూనాలు సేకరించారు. భూమి ఆరోగ్యం ఏ భూమిలో ఏ పంట సాగుచే యాలి ఎరువులు ఎంతమేర వాడాలో తెలుసుకో వాలంటే రైతులు విధిగా మట్టి పరీక్షలు చేసుకోవా లని కే ఏ ఇ ఓ రవితేజ వివరించారు

## పాఠశాలల్లో మిగులు సీట్ల కేటాయింపుకై వినతి

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నియో జకవర్గంలోని సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల్లో ఉన్న మిగులు సీట్లను అర్హులైన విద్యార్థులకు కేటా యించాని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ను కోరినట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సంక్షే మ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి కన బరుస్తున్నారని అయితే సీట్ల కేటాయింపు చేపట్టక పోవడంతో విద్యార్థులు నష్టపోయ్యే పరిస్థితి ఉంద న్నారు. వెంటనే మిగులు సీట్లను భర్తీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తానని మంత్రి చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## వివాహ వేడుకల్లో ప్రముఖులు



ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: తెలంగాణ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు లాయక్ పాషా చిన్న కుమార్తె వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. కరీంనగర్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కీర్తిశేషులు గులాం ర బ్బాని కుమారుడైన అఫ్రోజ్ తో లాయక్ పాషా కుమార్తె వివాహం ఘనంగా జరిగింది. వివాహ వేడుకలకు తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి వేములవాడ నియోజకవర్గం ఇం చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు, మాజీ మార్కెట్ క మిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చై ర్మన్ ఆర్ రాజు లతోపాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదు లు, జర్నలిస్టులు, వైద్యులు, పోలీసు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, లా యక్ పాషా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, పెళ్లి కుమారుడు అఫ్రోజ్ బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హా జరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మానేరులో ఒలంపిక్ డే



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:అంతర్జాతీయ ఒలం పిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో అట్టహాసంగా ఒలంపిక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశా లకు చెందిన విద్యార్థులు ఒలంపిక్ టార్చ్, ఐదు రంగుల ఒలంపిక్ రింగ్స్‌తో పెద్ద ఎత్తున ర్యాలీ చేశారు. అంతకు ముందు ఒలంపిక్ టార్చ్‌ని మానేరు విద్యాసంస్థల డైరె క్టర్ కడారి సునీతారెడ్డి వెలిగించి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచానికి ఒలంపిక్ డే క్రీడా స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. క్రీడలపై అవగాహన కల్పిస్తూ పత కాల సాధనే లక్ష్యంగా ఒలంపిక్ స్ఫూర్తిని యువతలో కలిగించాలనే ఉద్దేశ్యంతో ఒలంపిక్ డేను అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ నిర్వహిస్తున్నదని విద్యార్థులకు వివరిం చారు. యువత క్రీడల్లో పాల్గొనాలనే ముఖ్య ఉద్దేశ్యంతో పాటు క్రీడలను , క్రీడాకారులను ఒకటి చేసే ప్రయ త్నమే ఒలంపిక్ డే అన్నారు. ఒలంపిక్‌లోని ఐదు రింగులు ఐదు ఖండాలను సూచిస్తుందన్నారు. మానేరు విద్యాసంస్థలలో విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనే విధంగా పాఠశాలలో ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, ప్రిన్సిపాల్స్ సరితారెడ్డి, అరుణ్, పిఇ టీలు సిలివేరి మహేందర్, తిరుపతి, జహేద, స్వామి లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

ప్రజాపక్షం/రామడుగు:దివంగత బిజెపి పార్టీ వ్యవస్థా పక సభ్యులు, మాజీ మంత్రి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలి దాన్ దివాస్ సందర్భంగా బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రప టా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం వాసుదేవరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మం డల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, మాజీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు జిట్టవేని అంజిబాబు, మం డల ఉపాధ్యక్షుడు కారుపాకల అంజిబాబు, దళిత మో ర్చా మండల అధ్యక్షుడు సెంటి జితేందర్, యువ మో ర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎడవెల్లి రామ్, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, బూత్ కమిటీ అధ్యక్షుడు కడారి శ్రీనివాస్, రాగం కన కయ్య, ఉత్తేమ్ కనకరాజు, తదితరులున్నారు.

## పొంచి ఉన్న ప్రమాదాలు... పట్టించుకోని అధికారులు

ప్రజాపక్షం / మల్లాపూర్ : పాత దామరాజ్‌పల్లి గోదా వరి నది నుండి నిత్యం వందలాది సంఖ్యలో అక్రమంగా ఇసుక ట్రాక్టర్లు రోడ్డెక్కి అతివేగంగతో నడిపి ఢీకొట్టిన అధికారులు మాత్రం షరా మామూలే అనే విధంగా పని చేస్తున్నారు. ఆదివారం రాత్రివేళ అక్రమంగా ఇసుకను తరలిస్తూ అతివేగంగా వెళ్తున్న ట్రాక్టర్ కొత్త దామ రాజు పల్లి గ్రామంలో ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టి ట్రాక్ట ర్ను ఆపకుండా రహస్య ప్రాంతంలో గ్రామ శివారు లోని దాచి ఉంచగా విషయం తెలుసుకున్న గ్రామస్థులు వెంబడించి పట్టుకోవడం చర్చనీయాంశమైంది. ఇలా ప్రతి రోజు మండలంలో ఏదో ఒక చోట అక్రమ ఇసుక రవాణా చేస్తూ ప్రమాదాలు జరుగుతున్న రెవెన్యూ, సంబంధిత మైనింగ్ అధికారులు మాత్రం అక్రమ ఇసుక రవాణాపై దృష్టి సారించలేకపోతున్నారు. బడా బడా నాయకుల సహకారంతో అధికారుల వత్తాసుతో ఇసుక అక్రమ దందా నడవడంతోనే ఇలా దృష్టి సారించలేకపో తున్నారనే ఆరోపణలు అనేకం.. అసలు ఇంత పెద్ద ఎత్తున మండలంలో ఇసుక అక్రమ వ్యాపారం జరుగు తున్న పట్టించుకోకపోవడం మామూళ్ల పర్వమేనని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఎంతైనా ఇసుక దందాకు మల్లాపూర్ మండలం అడ్డాగా మారింది అనడంలో అతి శయోక్తి లేకపోలేదు.

## నేడు సిఎం,మంత్రులు రైతులతో ముఖాముఖి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:వానాకాలం 2025కు సంబం ధించి పంట సాగుకై పెట్టుబడి సాయంగా రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా ఈ నెల 24న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర సచివా లయం వద్ద నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు హైదరాబాదు నుంచి రైతు సదస్సులో రైతులతో ప్ర త్యక్ష ముఖాముఖి పాల్గొంటారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పండుగ వాతావరణంలో రైతు సదస్సును నిర్వహించేం దుకు జిల్లాలోని 55 రైతు వేదికల వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు , అందుకు నోడల్ ఆఫీసర్‌గా మండల స్థాయి అధికారులను నియ మించి రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు, రైతులు చేరుకు నేలా చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

వార్తకు ఫోటో ఉంది

## వర్షాలు కురవాలని జలాభిషేకం



ప్రజాపక్షం/కొత్తపల్లి: గత నెల రోజుల నుంచి వర్షాలు కు రవకపోవడంతో అన్నదాతలు వర్షాలు కురవాలని కొత్తపల్లి ప ట్టణంలోని దేవాలయాల్లో దేవుళ్లకు పూజలు చేసి విగ్రహాలకు జ లాభిషేకం చేశారు. డప్పు చప్పుళ్లతో అంగరంగ వైభవంగా ఊరిలో ఉన్న విగ్రహాలను శుభ్రం చేస్తూ వరుణ దేవున్ని వేడుకుని ఊరి నడిబొడ్డున ఉన్న బొడ్రాయి దగ్గర గ్రామస్తులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్కూరి శ్రీనివాస్, బండ కిషన్ రెడ్డి, బండ హరికృష్ణ రెడ్డి, కలకొండ నరసింహారెడ్డి, కూర జనార్ధన్, ఎల్ల రాములు, గట్టినేని రాజేష్, రవి, రఘుపతి, రమణ, నారాయణ రెడ్డి, నరేష్, కర్ర రాజు, శ్రీనివాస్, కుతాటి కనకయ్య, కూర లచ్చన్న, కోదాటి రాజమల్లు తదితరులున్నారు.

## నోట్‌బుక్స్ సామాగ్రి పంపిణీ

ప్రజాపక్షం / మల్లాపూర్ : మండలంలోని మొగిలిపేట గ్రామా నికి చెందిన లైఫ్ కేర్ మెడికల్ యజమాని స్వచ్ఛంద సేవకుడు తోకల రాజు తన వంతు సహాయంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ఇతర సామాగ్రిని ఉచితంగా అందజేశాడు. ఈ మేరకు ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న సుమారు 20 మంది నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేసి ఉదారతను చాటుకు న్నాడు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు అండగా నిలిచిన యజమాని తోకల రాజును పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారు. ఈ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు వేముల శ్రీనివాస్, విడిసి చైర్మన్ వంగ శ్రీనివాస్ రెడ్డి, విడిసి సభ్యులు శ్రీనివాస్, సాయిరాం, జగదీశ్వర్, అనిల్, శ్రీని వాస్, ఉపాధ్యాయులు సుమిత్రా దేవి, బబ్బూరి రాజేందర్, కృష్ణ వేణి, స్రవంతి, నందిని తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాపక్షం / మల్లాపూర్ :మండలంలోని గుండంపల్లి, పాత దామ రాజుపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అంది స్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాం గ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షే మానికి అభ్యున్నతికి అనునిత్యం పని చేస్తుందని, పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, మాజీ సర్పం చులు భూపెల్లి దేవయ్య, మామిడి లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్య క్షుడు నాసం రాజ తిరుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ నారాయణ రెడ్డి, నాయకులు రొండ్ల రాజారెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చిన్నారెడ్డి, అంజయ్య, పంచాయతీ కార్యదర్శులు నారాయణ రెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

# నిజాలు తెలుసుకుని మాట్లాడాలి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ప్రజాపక్షం/ఖానాపూర్ :**గత పాలకుల నిర్లక్ష్యంతో ఇప్పుడు ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ఇక్కడ చోటు లేదు.వారు చేసిన తప్పిదాన్ని కప్పి పుచ్చుకోని,ఇప్పుడున్న ప్రభుత్వం పై తప్పుడు ఆరోప ణలు మాట్లాడడం సరైన పద్ధతి కాదు అని నాకు ఎలాంటి ప్రాంతీయ బేధాలు లేవని ఎప్పుడైనా నియో జకవర్గ ప్రజల క్షేమం కోరుకుంటానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప కార్యాలయంలో మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఖానాపూర్ నుండి ఉట్నూర్ కు తరలించడం అన్నది తప్పుడు ఆరో పణ అని,పూర్తి వివరాలు తెలియకుండా ఎవరు పడితే వారు ఏది పడితే అది మాట్లాడం సరైన చర్య కాదు అని అన్నారు.ఏదైనా విషయం ఉంటే పూర్తిగా తెలుసు కొని మాట్లాడాలని ఖానాపూర్ పట్టణంలో 110 ఎక రాల స్థలం కాకుంఆ కేవలం 76 ఎకరాల 20 గుంటల రెవెన్యూ భూమి మాత్రమే ఉందని,ఇది ఎమ్మార్వో,ఆర్డీవో ఇచ్చిన సర్వే ప్రకారం చెబుతున్న అని,అట్టి భూమిలో బస్సు డిపో,పోలీస్ హెడ్ క్వార్టర్,డబుల్ బెడ్‌రూమ్ ప్లాట్ల కోరకై అంబేద్కర్ సంఘ భవనానికి,అగ్నిమాపక కార్యాలయానికి మిని స్టేడియం కొరకై గిరిజన భవనం,కస్తూర్బా బాలుర పాఠశాల కొరకై ఇలా ఈ భూమిలో చాలా వరకు కేటా యించడం జరిగిందని తెలిపారు.ఇవన్నీ కూడా గత బీజెపి,బిఆర్ఎస్ పార్టీల అధికారంలో ఉన్నప్పుడే జరి గాయని,ఇప్పుడు వాళ్లే రోడ్డు మీదకువచ్చి ఏమి తెలి యనట్టు,ధర్నాలు చేయడం ఎంత వరకు సమంజ సంమో వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఇప్పుడు స్థానిక ఎన్నికలు వస్తున్నందున,వారు చేసిన అవినీతి కప్పిపుచ్చుకోవడానికి,ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని అన్నారు.గ. ప్రజల గురించి ఏ ఒక్కరు పట్టించుకోలేదు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్,వైస్ చైర్మన్ మజీద్,మున్సిపల్ మాజీ చైర్మన్ లు రాజురా సత్యం,రాజేందర్,జిల్లా అధ్యక్షు రాలు గంగభవాని,మండల అధ్యక్షుడు దొనికేనీ దయా నంద్,పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేష్,గంగ నర్సయ్య లక్ష్మీ పతి సత్యం యూసుఫ్ ఖాన్,కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండ లంలో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించాడు. నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహ్మద్‌నగర్ మండలకేంద్రానికి చెందిన అబ్దుల్ గని (35) కిరాణాషాపు కొనసాగిస్తుండగా సామాగ్రి కొనుగోలుకు ఆయన నిజాంసాగర్‌కు తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై నిజాంసాగర్‌కు వెళ్తుండగా సుల్తాన్‌నగర్ గ్రామ శివారులోని కల్లు దుకాణం వద్ద తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుని భార్య షహనాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని బాన్సువాడ ఏరి యా ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు.

## కాంప్లెక్స్ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**మహ్మద్‌నగర్ కాంప్లెక్స్ అవసరాల నిమిత్తం సోమవారం పీఆర్‌టీయు మహ్మద్‌నగర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు నారాయణ, వెంకట్‌రాంరెడ్డిలు 10 వేల రూపాయలను పాఠశాలకు విరాళంగా అందిం చారు. ఇట్టి డబ్బులను ప్రధానోపాధ్యాయుడు మధుసూధన్ రాజుకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పీఆర్‌టీయు సంఘ భాద్యులు వెంకటర మణ, పండరి, అద్యాపకబృందం పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయుడు నారాయణ, వెంకట్‌రాంరెడ్డిలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవగాహన

**ప్రజా పక్షం/మల్యాల :** డ్రగ్స్ రహిత తెలంగాణ నినాదం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకె లుతుంది. ప్రజలకు,విద్యార్థులకు అవగాహన సద స్సులు నిర్వహిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా 5 రోజుల పాటు యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో ,యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు ఏర్పా టు చేశారు.ఇందులో భాగంగా మల్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమ వారం మధ్యాహ్నం విద్యార్థిని,విద్యార్థులకు మాద క ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను,డ్రగ్స్ బారిన ప డి జీవితాలను నాశనం చేసుకోవద్దని,మత్తు పదా ర్థాలు సప్లై చేసే వాళ్లపైన,వినియోగించే వారి పై నిఘా ఉంచామని మల్యాల సీఐ నీలం రవి వివ రించారు. ఎస్సై నరేష్ కుమార్,కళాశాల ప్రిన్సి పాల్ శివ రామ కృష్ణ,అధ్యాపక బృందం,విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ నాయకులపై పెట్టినకేసులు ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** జగిత్యాల జిల్లా కేంద్రం లోని జిల్లా ప్రధాన కోర్టుకు హాజరైన ఎంఆర్‌పిఎస్ నాయకులు 2022ఆగష్టు 3న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థా పక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన సందర్బంగా జాతీయ రహదారి దిగ్బం దాంలో భాగంగా కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిగ్భదం చేయడం జరిగింది. దిగ్బందం చేస్తున్న సమయంలో మల్యాల పోలీసులు స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించి 8మంది పై కేసు నమోదు చేశారు. ఏ1 మీసాల సాయిలు, ఏ2 నక్క సతీష్, ఏ3 సురుగు శ్రీనివాస్, ఏ4 నక్క సతీష్, ఏ5 నలవాల వినోద్, ఏ6 బెజ్జందకి శ్రీనివాస్, ఏ7 దొనకొండ నరేష్, ఏ8 కట్కూరి కరుణాకర్ లపై కేసు నమోదు చేశారు. ఈ కేసుల నేపథ్యంలో సోమవారం స్థానిక నాయకులు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్బంగా నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ సాధన సాధించుకోవడం జరిగిందని, న్యాయబద్ధమైన తమ పోరాటాన్ని అణచి వేయడానికై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపై విధంగా ప్రయత్నించా రని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎంఆర్‌పిఎస్ ఉద్యమ కారులపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## ముఖర్జీ బలిధాన్ దివాస్ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగ పూర్ మండలం పెంబట్ల గ్రామంలో ముఖర్జీ బలిదాన్ దివాస్ దినోత్సవ సందర్బంగా బిజెపి మండలాధ్యక్షులు రెంటం జగదీష్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ముఖర్జీ ఒక మంచి జాతీయవాది, న్యాయవాదని, అనేక ప్రజా ఉద్య మాలు కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాస నాగేంధర్, బొక్కల రమేష్, వంగపెల్లి పవన్, బొడ్డుపెల్లి శేఖర్, నిమ్మల ఉదయ్, తురపాటి మహేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు నిర్మల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.సుద ర్శనం స్పష్టం చేశారు. వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి,వాటిని సకాలంలో పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు.ఇప్పటివరకు విద్యుత్ ప్రజావాణి లో 522 పరిష్కరించినట్లు అధికారులు వెల్లడించారు. విద్యుత్ సమస్యలు,విద్యుత్ సరఫరాలో హెచ్చుత గ్గులు,కేటగిరీ మార్పు,పేరు మార్పు,ప్రమాదకరమైన స్తంభాలు వంటి ప్రధాన సమస్యలపై ఫిర్యాదులు స్వీక రించడబడుతున్నాయి.సమస్య తీవ్రతను బట్టి,వాటిని తక్షణమే లేదా కొంత సమయం తీసుకోని పరిష్కరిచడం జరుగుతుందని సుదర్శనం తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులతో సత్సంబంధాలు మరింత మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.సర్కిల్ పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో అనగా సర్కిల్ ఆఫీస్,డివిజన్ ఆఫీస్,ఈఆర్వో,సబ్ డివిజన్ ఆఫీస్,సెక్షన్ ఆఫీస్ లలో విద్యుత్ ప్రజావాణి కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు.

## పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు.ఫిర్యాదులను స్వీకరించిన వెంటనే,ఎస్పీ డా.జానకి షర్మిల సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్లో మాట్లాడి,బాధితులకు చట్టప రంగా అందాల్సిన సహాయాన్ని అందించి,వారి సమస్య లను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి,పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతి గురించి నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్‌తో ఎస్పీ చర్చించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏఎస్పీ రాజేస్ మీన ఐపీఎస్,పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,డీసీఆర్‌బీ ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల త్వరితగతిన పరిష్కరించాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన స్వయంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి దరఖాస్తును పరి శీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచిం చారు.అలాగే,వర్షా కాలం నేపథ్యంలో గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడద న్నారు.వనమహోత్సవంలో భాగంగా శాఖల వారీగా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని,అందుకు అవసరమైన ఏర్పాట్లును పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు అందేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని ఆయన సూచించారు.అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఆర్డీవో రత్న కళ్యాణి,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలంటూ వినతి




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. జిల్లా కేంద్రంలో కార్పోరేట్ ప్రభుత్వ అనుమతులను తుంగలో తొక్కి జిఓ నెం. 1, 10, 92, 42లను ఉల్లంఘించి ఇష్టా నుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీసు బోర్డులో పెట్టకుండా నియమ నిబంధనలు ఉల్లంఘించి నడుస్తున్న నారా యణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎఓ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కుషాల్, నవీన్, సంజయ్, టోకు, సంతోష్, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పోసవ్వ అంతిమయాత్రలో డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు



**ప్రజాపక్షం/సరాంగాపూర్ :**సారంగాపూర్ మండలం మలక్ చించోలి గ్రామానికి చెందిన దాసరి లక్ష్మి నారా యణ,దాసరి రమేష్,దాసరి లింగయ్య మాతృమూర్తి అనా రోగ్యం కారణంగా స్వర్గస్తుల య్యారు.విషయం తెలుసు కున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహ రి రావు గ్రామంలో ఆమె అ మృతదేహానికి నివాళులు అర్పించారు.అనంతరం అంతిమయా త్రలో పాల్గొన్నారు. దాసరి రమేష్ కుటుంబసభ్యులను పరామ ర్శించారు.ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.భగవంతుడు బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. వారుతో పాటు నిర్మల్ సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సోమాభీమ్ రెడ్డి,అబ్దుల్ హాది,మండల పార్టీ అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య,విలాష్‌రావు,వెంకట్రామ్‌రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నవీన్, సుమన్, ముత్యం రెడ్డి, అట్ల పోతారెడ్డి,భోజన,మధుకర్, సాయన్న తదితరులున్నారు.

## వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**మండలంలోని కుప్కల్ గ్రామంలో చెపట్టిన ఇండ్లను ఎంపి డివో గంగుల సంతోష్‌కుమార్ సోమవారం నాడు పరిశీలించారు.ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణ పనులను ఆయన తనిఖీ చేశా రు.పనులను త్వరిత గతిన పూర్తీ చెయాల న్నారు.అనంతరం నర్సరీని పరిశీలించారు. వనమహోత్సవానికి కావలసిన మొక్కలను ఆయనపరిశీలించారు.ఎంపిడివోవెంట ఎపి వోనర్సయ్య,జిపిసిబ్బందితదితరలుఉన్నారు

## బిజెపి పంచాయతీ చౌక్ కార్యక్రమం

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**బిజెపి పార్టీ ఆదేశాల మేరకు వేల్పూర్ మండలంలోని కోమన్‌ప ల్లిలో పంచాయతీ చౌక్ కార్యక్రమాన్ని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బెల్ధారి నవీన్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా నవీన్ మాట్లాడుతు బాల్కోండ నియోజకవర్గ ఇంచార్జీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరి గిందన్నారు.నవీన్ మాట్లాడుతు మూడు నెలల సన్నం బియ్యం ఇస్తున్నామని చెప్ప డాన్ని తీవ్రంగా ఖండించారు.ఇస్తున్న ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం నుండి వచ్చినవే అని అన్నారు.రేషనక పంపిణీ చేస్తున్న దుకాణాలలో మోఢీ ఫోటొ పెట్టకపోవడం పట్ల మండిపడ్డారు.కేంద్ర ప్ర భుత్వం చెపట్టిన పథకాలను ప్రజల్లోకి ఉధృ తంగా తీసుకెల్లాలని కార్యకర్తలకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భానుచందర్,ఉపాధ్యక్షుడు లింగన్న,,రాకేష్ తదితరులు పాల్గోన్నారు.

## డా,శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి..

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**జనసంఘ వ్యవస్థాప కుడు,విద్యావేత్త,భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రజాద్ ముఖర్జీ కి బిజెపి పార్టీ మండల శాఖా అధ్య ర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు .సోమవారం నాడు వేల్పూర్ మండ లం కు క్నూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బెల్ధారీ నవీన్ మాట్లా డుతు దేశ సమైఖ్యత కోసం పాటుపడి ప్రాణాలను అర్పించిన గొప్ప వ్యక్తి డా, శాంప్రసాద్ అని గుర్త చేశారు.ఈ కార్యక్ర మంలో భానుచందర్,నీలెంధర్,ర్యాడ శ్రీను, రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని మహిళ మృతి

**ప్రజాపక్షం/ఆర్మూర్:**నందిపేట్ పట్టణ కేంద్రానికి చెందిన మాడబోయి లక్ష్మి బాయి ప్రమాదవశాత్తు ఆర్మూర్ మామిడిపల్లి రైల్వే స్టేషన్‌కి సమీపంలో గోవింద్‌పేట్ బ్రిడ్జి నుంచికొద్ది దూరంలో రైలు కింద పడి మృతి చెందింది. ఉదయం ప్యాసింజర్ రైలు ఢీకొన డంతో సుమారు రెండు గంటల పాటు ప్రాణాపాయ స్తితిలో కొట్టుమిట్టాడుతుంగా వెనక నుంచి వచ్చిన గూడ్స్ రైలు లోకో పైలట్ ఆమెను చూసి రైలు ఆపి అత్యవసరసి బ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందినట్టు ఘటనా స్తలంలో ఉన్నవారుతెలిపారు. బాధి తురాలికి భర్త, కుమారుదు, ఇద్దరు కుమార్తె లుఉన్నారు. పెద్ద కూతురు ఆర్మూర్‌లో నివాసం ఉండగా ఆమెను చూడడానికి ఆర్మూర్ వచ్చినట్టు సమాచారం.

# ధర్మపురి హిల్స్ కాలనీని సందర్శించిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**జిల్లా కేంద్రంలోని ధర్మపురి హిల్స్ కాలనీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమ వారం సందర్శించారు. గతంలో అసైన్డ్‌మెంట్ భూములను పంపిణీ చేసిన లబ్ధిదారుల జాబితాను పరిశీలించారు. ప్రభుత్వం అందించిన నివేశన స్థలాలలో లబ్ధిదారులే నివా సముంటున్నారా అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. లబ్ధిదారులుగా కొనసాగుతున్న వారి పట్టా సర్టిఫికెట్లను తెప్పించుకుని, అవి అధికారికంగా జారీ చేసినవేనా లేక నకిలీవా అని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ధర్మపురి హిల్స్ కాలనీలో ఎన్ని కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖా స్తులు చేసుకున్నాయి. ఎంతమందికి ఇప్పటివరకు ఇళ్ల మంజూరీలు లభించాయని వార్డు ఆఫీసర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేకుల షెడ్లు, తాత్కలిక గృహాలలో నివాసాలుంటున్న వారిలో అర్హత కలిగిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఇప్పటికే ఆమోదం తెలుపబడిన 26 మంది లబ్ధిదా రులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చూడాల న్నారు. అటవీ హద్దుల సమస్య కారణంగా కొంతమంది నిర్మాణాలను చేపట్టలేకపోతున్నారని మాజీ కార్పోరేటర్ హారూన్ కలెక్టర్ దృష్టికి తేగా, అటవీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసు కునేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వం తరపు నుండి అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, తహసీల్దార్లు బాలరాజు, విజయ్‌కాంత్ ఉన్నారు.

# ముగిసిన టియుసిఐ రాష్ట్ర మహాసభలు

### నూతన కార్యవర్గం వెల్లడి




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్:**టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాదులో జూన్ 21,22 తేదీల్లో విజయవంతమయ్యాయని టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ అన్నారు. రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులుగా కె. సూర్యం, ఎల్. పద్మ ఏకగ్రీవ ఎన్నిక. సోమ వారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియు సిఐ రాష్ట్ర కమిటి ఆద్వర్యలో కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా నూతన రాష్ట్ర కమిటిని టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ పరిచయం చేశారు. టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాద్‌లో జూన్ 21,22 తేదీల్లో విజ యవంతమయ్యాయని, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా కె. సూర్యం, ఎల్. పద్మలు, 26 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సంద ర్భంగా పలు డిమాండ్లను ఆమోదించారు. మహాసభల జయప్రదం కోసం కృషి చేసిన నాయకులకు, కార్యకర్త లకు, ముఖ్యంగా వివిధ రంగాల కార్మికులకు రాష్ట్ర కమి టిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. టియుసిఐ రాష్ట్ర కమిటి ఉపాధ్యక్షులుగా ఎం.నరేందర్, ఎం. హన్మేష్, జి. రామయ్య, కె. రాజన్న, సి. వెంకటేశ్, సహాయ కార్యద ర్శిగా ఎం. వెంకన్న, ముత్తన్న, వి.ప్రవీణ్, అరుణ్‌కుమార్, యాకుబ్ షావలి, కోశాధికారిగా కిరణ్‌లను రాష్ట్ర కమిటి సభ్యులుగా 26 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడుఎం. నరేం దర్, సహాయ కార్యదర్శులు , రాష్ట్ర కమిటి సభ్యులు రాజే శ్వర్, మల్లేశ్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 200 కుటుంబాల పైగా నివాసం పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/ఆర్మూర్ :**మునిసిపల్ కేం ద్రంలోని యోగేశ్వర కాలనీలో అన్యా యం జరుగుతుం దని కాలనీ అధ్యక్షుడు యాదయ్య సోమవారం ప్రెస్‌క్లబ్ భవనం మీడియా సమావేశంలో అన్నారు. వార్డు నెంబరు 25లో వీధి నెంబరు 3, కాలనీ గల 200 మందికి పైగా పిల్లపాపలతో నివ సిస్తున్నాము. గీత నర్సింగ్ ఆసుపత్రి వెనక ఉన్న 5 శాతం భూమి యంది మునిసిపల్ సీలింగ్ ల్యాండ్ బైలాస్ చట్టానికి విరుద్ధంగా టిపిఒ / కమిషనర్ అనుమతి లేకుండా మాల వారు కాలనీవాసులను భయపెడుతు నిర్మాణం చేస్తున్నారు. మా కాలనీలో మాల వారు లేకున్నా మాజీ సంఘం అంటు సంఘ భవన నిర్మాణం చేస్తున్నా రంటూ పేర్కొన్నారు. 5 శాతం భూమిలో చిన్న పిల్లల మిని పార్కు కోసం గతంలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఈ కాల నీకి వచ్చి ఉద్యానవనం శాఖ వారిని మునిసిపల్ కమిషనర్ లకు మిని చిన్న పిల్లల పార్కు కోసం కావలసిన ఏర్పాట్లు చేయమని ఆదేశించారు. ఈ స్తలంలో మాలా వారు అడ్డుకుంటు సంఘం పేరుతో మా కాలనీ యందు భవనం దౌర్జన్యంగా కడుతున్నారని అన్నారు. నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేసి మా కాలనీ వాసులకు న్యాయం చేయాలన్నారు. యాదయ్య ఇంటి ముందు ఉన్న బోరు బావిలో రాళ్లు రప్పలు వేసి నీరు రాకుండా బోరును డ్యామేజి చేసి కరెంటు మీటరు వైర్లు కట్ చేసి, వాటర్ పంపును కూల్చివేశారు. వీరందరు వచ్చి ఇబ్బంది పెడుతు టార్చర్ చేస్తున్నారు. ఆ స్తలం అక్రమంగా ఆక్రమించుకొని, అంబే ద్కర్ విగ్రహాన్ని పెట్టి, అంబేద్కర్‌ను అవమానిస్తున్నారని అన్నారు. దౌర్జన్యంగా అర్ధరాత్రి బోరుబావి పక్కనే బోరు వే శారు. మునిసిపల్ టిపివోకు అదే రాత్రి ఫోన్ ద్వారా చె ప్పడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మీడియా ద్వారా అధికారులను కోరుతు అక్రమ కట్టడాలను తక్షణమే ఆపి వేసి కాలనీ వాసులకు న్యాయం చేయాలని కోరారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌గౌడ్...



**ప్రజాపక్షం/మంచిర్యాల :** జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలి దాన్ దివస్ సందర్భంగా సోమవారం మంచిర్యాలలో బిజెపి జిల్లా కార్యాలయంలో ముఖర్జీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ, ఒకే దేశంలో రెండు జెండాలు రెండు రాజ్యాంగాలు ఉండవద్దనే నినాదంతో ఆర్టికల్ 370 రద్దు చేయాలని శ్యాంప్రసాద్ ముఖర్జి పోరాటం చేశారని అన్నారు. దేశ ప్రయోజనాల కోసం జన సంఘ్ స్థాపించి ప్రజల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడు ముఖర్జి అన్నారు. ముఖర్జీ ఆశయాలను బిజెపి నాయకులు అందరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## కుసంస్కారి బిజెపి ఎంపీ అరవింద్

### మాజీమంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**గత ఐదు దశాబ్దాలుగా ప్రజాసేవలో ఉండి రాష్ట్ర సాధన కోరకు చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు,తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కల్ల కుంట్లు చంద్ర శేఖర్ రావును విమర్శించే స్థాయి ఎంపీ అరవింద్‌కు లేదని మాజీ మంత్రి,బాల్కోండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో మండి పడ్డారు. తండ్రి వయస్సు ఉన్న కేసీఆర్,తెలం గాణ ఉద్యకారులైన కేటిఆర్,హరీష్‌రావు,కవితలపై వ్యక్తిగతంగా తన అక్కసును వెళ్ళగక్కుతున్న అరవింద్ మాట్లాడిన మాటలు తన దిగజారుడు తనాన్ని సూచిస్తున్నాయని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోరకు బిఆర్ఎస్ పోరాడు తుంటే, బిజెపి ఎంపీలు మాత్రం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగా ణాకు చేస్తున్న అన్యాయంపై ఒక్క మాట కూడా మాట్లాడే పరిస్థితి లోలేరన్నారు.అనేక విషయాల్లో మీ బిజెపి పార్టీలోనే భిన్న అభిప్రా యాలు ఉన్నామని మొదలు వాటిని పరిష్కరించుకోని ఇంకోకరి మీద ఎడువు అని గుర్తు చేశారు.ప్రజలే న్యాయ నిర్ణేతలు సమయం వచ్చినప్పుడు నీ (అరవింద్) అహంభావాన్ని రాజకీయంగా పాతా ళానికి తెక్కిపెట్టడం కాయం అని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు.

## దొంగ అరెస్ట్ .. వాహనం స్వాధీనం



**ప్రజాపక్షం/నిజాం-సాగర్:** నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో గత నెల 26న కుస్తీ పోటీలు నిర్వహించగా తిలకిం చేందుకు వెళ్ళిన వడ్డేప ల్లికి చెందిన పొట్టోళ్ళ సాయిరాంకు చెందిన ద్విచక్ర వాహనం(పల్సర్) పోయిందని ఆయన నిజాంసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సోమవారం ఉదయం ఎస్సై శివకుమార్ నర్సింగ్‌రావుపల్లి చౌరస్తాలో వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న తరుణంలో అనుమానస్పదంగా కనిపించిన చిన్నకొడప్‌గల్ గ్రామానికి చెందిన గురిగే రవిని అదుపులోకి తీసు కుని విచారించగా తానే పల్సర్ వాహనం చోరీ చేశానని ఒప్పుకు న్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రవిని అదుపులోకి తీసుకుని రిమాం డ్‌కు పంపించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## నానో యూరియాను వాడండి

### వ్యవసాయాధికారి సూచన




**ప్రజాపక్షం / నందిపేట్ :**రైతులు తమ పంటకు నానో యూరియా లిక్విడ్ వాడితే మంచి దిగుబడులు, బాగా పనిచేస్తుందని మండల వ్యవసాయాధికారిణి జ్యోత్స్న భవాని సూచించారు. ప్రస్తుతం యూరియా కొరత దృష్ట్యా దీనిని వాడాలన్నారు. చాలా మంది రైతులు యూరియా కొరత అని ముందే నిలువచేసుకున్నారని, ప్రస్తుతానికి మండలంలో యూరియా కొరత లేదని రైతులు గుర్తించాలనిచె ప్పారు. పంటలకు ముందుగా ఒక్క బస్తా యూరియా వేసి రెండో కోటకు నానో యూరియా వాడాలని, దీని వల్ల ఖర్చు తక్కువ ఇబ్బంది లేకుండా పిచికారి చేయవచ్చని ఆమె అన్నారు.

## యూరియా కొరత లేదు

**ప్రజాపక్షం / నందిపేట్ :**డొంకేశ్వర్ మండల పరిధిలోని గ్రామాల్లో యూరియా కొరత లేదని మండల వ్యవసాయాధికారి మదుసూదన్ తెలిపారు. ప్రతి గ్రామంలో 300 బస్తాల చొప్పున నిలువ ఉన్నాయ ని ఆయన చెప్పారు. రైతులు ఇబ్బంది పడాల్సిన పని లేదని మరింత యూరియా వస్తుందని అన్నారు. మండలంలో సోయాబిన్ 648 ఎకరాలు, మొక్కజొన్న 2150 ఎకరాలు, పసుపు 1450 ఎకరాలు, వరి సుమారు 2300 ఎకరాలు, శ్రీరాంసాగర్ పరిధిలో 8700 ఎక రాలు అన్ని గ్రామాల్లో సాగు చేస్తున్నారని మదుసూదన్ చెప్పారు.

## జి.పి నూతన భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/భీమ్‌గల్:**ఎర్గట్ల మండలం బ ట్టాపూర్ గామంలో ఇర వైఐదు లక్షల నిధులతో నిర్మిస్తున్న నూతన గ్రామ పంచాయతీ భవ నానికి సోమవారం నాడు పంచాయతీ రాజ్‌శాఖాఎఇబట్టా చార్య,గ్రామకమిటిస భ్యులు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభి ంచారు.ఈ కార్యక్రమంలో విడిసి సభ్యులు ,కాంగ్రెస నా య కులు,కార్యదర్శిరవితదితరులుపాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### మంచిర్యాల జిల్లాషీ టీమ్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ నరేష్...

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లాలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి వాటి వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కలిగించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ న రేష్ అన్నారు. సోమవారం ముల్కల్ల సోషల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఉన్న షీ టీంలు దాని ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి వివరించారు. మానవ అక్రమ రవాణ, ఫోక్సో చాట్టాలు, బాల వివాహాలు దాని పరిణాలు, గంజాయి వాడకం వల్ల కలిగే నష్టాలు తదితర అంశాల గురించి వివరించారు. ఈవ్‌టీజింగ్ సోషల్ మీడియా దాని పరిణామాల గురించి సైబర్‌క్రైం, సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 గురించి డయల్ వంద ప్రాముఖ్యత, నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలని, మహిళలు పిల్లల రక్షణకు ఉన్న చట్టాలను సోషల్ మీడియా వల్ల జరుగుతున్న నష్టాలు, లాభాల గురించి అవగాహణ కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన , మహిళలను వేధించిన రోడ్డుపై వెళ్ళేటప్పుడు షవహేళనగా మాట్లాడినా, ఉద్దేశ్యపూర్వకంగా వెంబడించినా వెంటనే 100 నంబర్‌కు గానీ రామగుండం షీ టీం నంబర్ 6303923700నంబర్‌కు ఫిర్యాదు చేసినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీం ఎస్ఐ హైమ, కానిస్టేబుళ్ళు శ్రవణ్, జ్యోతి, శ్రీలత, పాఠశాల ప్రన్సిపల్ మోహన్, వైస్ ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పదాధికారులకు రెండురోజుల శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/వాంకిడి:**వాంకిడి మండల కేంద్రం లోని వెంకటేశ్వర మండల సమాఖ్య సంఘంలో గ్రామసంఘాల నూతనంగా ఎన్నికైన పదాధికారులకు రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొత్తం 36 విఒల నుండి ప్రతి విఒకు ముగ్గురు ఓబిలుగా కలిపి 108 మంది సభ్యులకు సంస్థాగత నిర్మాణం గురించి సెర్ప్ నుండి వచ్చిన ఎస్ఆర్‌పిలు (స్టేట్ రిసోర్స్ పర్సన్) లక్ష్మి, పద్మ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మహేష్, సిసిలు జాడీ భీంరావు, దుర్గం శ్యామరావు, జాడీ లక్ష్మినారాయణ, కవిత, సునీత, శ్రీదేవి, సురేందర్, వేణు గోపాల్ పాల్గొన్నారు.

## ఎఫ్‌డిఒగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్

**ప్రజాపక్షం / జన్నారం :**జన్నారం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్‌గా రామ్మోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఫారెస్ట్ అధికారులు ఆయనకు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎఫ్‌డిఓ రామ్మోహన్ మాట్లాడుతూ అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫారెస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారన్నారు. సమిష్టిగా కృషి చేయాలన్నదే తన ఆకాంక్షగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు సుష్మారావు, కారం శ్రీనివాస్, పలువురు బీట్, సెక్షన్ ఆఫీసర్లు పాల్గొన్నారు

## కాలం చెల్లిన బస్సులు సీజ్ చేయాలని వినతి



**ప్రజాపక్షం/ మంచిర్యాల :**కాలం చెల్లిన పాఠశాల బస్సులను సీజ్ చేయాలని కోరుతూ టివియువి రాష్ట్ర నాయకుడు చిప్పకుర్తి శ్రీనివాస్ సోమవారం జిల్లా రవాణా శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమైన సమయంలో ప్రైవేటు పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా ఫిట్‌నెస్ లేని బస్సులతో విద్యార్థులను రవాణా చేస్తూ రవాణా శాఖ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయని, ఈ విధంగా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. తల్లిదండ్రులకు పాఠశాల బస్సుల వాడకం పేరుతో మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకున్న తర్వాత, ప్యాసింజర్ ఆటోలు, టాటా ఏస్ లతో విద్యార్థులను తరలిస్తున్నట్లు ఆరోపించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధ్యత లేదంటూ తప్పించుకుంటున్న యాజమాన్యాల తీరును ఆయన ఖండించారు. రవాణాశాఖ అధికారులు కేవలం పైపై తనిఖీలు చేస్తూ ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని, జిల్లాలోని చాలా బస్సులు ప్రమాదపు అంచుల్లో ఉన్నాయని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాతే అధికారులు స్పందించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న బస్సులకు బాధ్యత లేని యాజమాన్యాలకు భారీగా జరిమానాలు విధించి, బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టివియువి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల రక్షణలో ఫ్రంట్ లైన్ సూపర్‌వైజర్ల పాత్ర అత్యంత కీలకం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :**సింగరేణి ఉద్యోగుల రక్షణలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర అత్యంత కీలకమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ అన్నారు. సోమవారం వృత్తి శిక్షణ కేంద్రంలో భూగర్భ, ఉపరితల గనుల్లో పనిచేస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు 12 రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమైన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు స్ట్రక్చర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా శ్రీరాంపూర్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గును రక్షణతో వెలికితీయడంలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. గనులలో ఏర్పడే పరిస్థితులను అర్థం చేసుకొని ముందుండి బొగ్గు వెలికితీత కార్యక్రమాలను చేపట్టే బాధ్యత వీరిది అని చెప్పారు. ప్రమాద పరిస్థితుల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టడం ద్వారా ఉద్యోగుల రక్షణకు తోడ్పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎన్ సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్లు కమురుద్దీన్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులు పరిశీలించిన శాస్త్రవేత్త రాంబాబు



**ప్రజాపక్షం /జన్నారం :**జలశక్తి అభియాన్ లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించేందుకు సెంట్రల్ టీం శాస్త్రవేత్త కె. రాంబాబు జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం పర్యటించారు. 2024–25 సంవత్సరానికి సంబంధించి కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంకుడు గుంతలు, ఫారం పండ్‌లు, కుంటలు, రూట్ ఆఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లాంటి 71 పనులను రాంపూర్, తిమ్మాపూర్, సింగరాయపేట, చింతగూడ, మల్యాల, పోనకల్, బాదంపల్లి, మురిమడుగు, వెంకటాపూర్, కలమడుగు, మొర్రిగూడ, ఇంధనపల్లి, కామనపల్లి, కిష్టపూర్ గ్రామాల్లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, సదానందం, ఎంపిడిఓ ఉమర్ షరీఫ్, ఎపిఓ రవీందర్, ఇసి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి రైతు వేదిక

### కోటపల్లి ఎఇఒ నిర్వాకంపై రైతుల ఆగ్రహం

**ప్రజాపక్షం/ చెన్నూర్ :**రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రైతు వేదికలు కొందరు అధికారుల నిర్లక్ష్యానికి బలి అవుతున్నాయి. చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండల కేంద్రంలో రైతు వేదికను ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించి, విధుల్లో గైర్హాజరవుతున్న కోటపల్లి క్లస్టర్ ఎఇఒ పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పక్కనే మండల వ్యవసాయాధికారి కార్యాలయం ఉన్నప్పటికీ, ఎఇఒ సహకారంతో కొందరు ప్రయివేట్ వ్యక్తులు రైతు వేదికలో ఆన్లైన్ సేవలు, జిరాక్స్ మెషిన్లు ఏర్పాటు చేసి, వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉచితంగా అందాల్సిన ప్రభుత్వ సేవలకు కూడా డబ్బులు వసూలు చేస్తూ దందాకు పాల్పడుతున్నారని మండిపడుతున్నారు. రైతు వేదికలో జరిగే ఈ అక్రమ కార్యకలాపాలపై సంబంధిత అధికారులకు పలు సార్లు ఫిర్యాదులు చేసినా వారు పట్టించుకోకపోవడం రైతులలో ఆగ్రహానికి కారణమవుతోంది. ప్రభుత్వ వనరులను ప్రయివేట్ వ్యక్తులు వినియోగించడమే కాకుండా, వేదికలో వినియోగిస్తున్న విద్యుత్ భారాన్ని ప్రభుత్వమే భరించాల్సి వస్తుండడం నిందనీయం అని వారు అంటున్నారు. ఇప్పటికైనా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసి, రైతు వేదికను ఆక్రమించిన ప్రయివేట్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎఇఒ పై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి, తల్లికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/జన్నారం:**మండలంలోని కలమడుగు గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇచ్చోడ మండలం లింగపూర్‌కు చెందిన వనిత (34) మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వనిత తన తలితో కలసి కలమడుగు గ్రామంలోని బంధువుల ఇంటికి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా, ఓ ఆటో వేగంగా వచ్చి ఢీ కొన్నది. ఈ ప్రమాదంలో తల్లీకూతుళ్ల ఇద్దరూ గాయాలపాలయ్యారు. తదనంతరం వారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ వనిత మృతి చెందారు. మృతురాలి తల్లికి కాళ్లు రెండు విరిగినట్లు సమాచారం. వనిత భర్త కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, ఆమెకు 13 ఏళ్ల అన్వేష్, 10 ఏళ్ల గణేష్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు.

## బిరుదుగొండ్ సేవాసంఘం రాష్ట్ర కమిటీ ఎన్నికలు

**ప్రజాపక్షం/జన్నారం :**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన బిరుదుగొండ్ (తోట) కులపెద్దల సమక్షంలో బిరుదుగొండ్ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నికలు ఆదివారం ఉట్నూర్ గిరిజన భవన్‌లో నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో పెందూర్ ఆనంద్ రావును గౌరవ అధ్యక్షుడిగా, మరుకాల దమకాల తిరుపతిని రాష్ట్ర అధ్యక్షుడిగా, తోడసం శ్రీనివాస్‌ను ప్రధాన కార్యదర్శిగా, జన్నారం మండలానికి చెందిన పెంద్రం రాజేశ్వర్ రావును కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మార్సికోల రాజ్ గోపాల్, మర్సుకోల రాజేష్‌లను రాష్ట్ర సలహాదారులుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిరుదుగొండ్ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధి కోసమే జాతీయ అభయాన్ పథకాలు

### జిల్లా గిరిజన అభివృద్ధిఅధికారి జనార్థన్....

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** గిరిజనగ్రామాలలో నివసిస్తున్న నిరుపేద గిరిజనుల అభివృద్ధికోసం ప్రధానమంత్రి జన జాతీయ ఆదివాసి న్యాయ మహా అభియాన్ దర్తి అభి జన జాతీయ అభియాన్ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకాలు ఉన్నాయని వీటిని గిరిజన గ్రామాలకు అవగాహణ కల్పించడానికి తాను అవగాహణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా గిరిజన అభివృద్ధిఅధికారి జనార్థన్ వివరించారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలంలోని నాగారం కొలాంగూడ గిరిజన గ్రామాల్లో ఈ అవగాహణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ స ందర్భంగా డిటిడిఓ మాట్లాడుతూ, గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న నిరుపేద గిరిజనులకు పక్కా గృహాలు, రోడ్లు, మంచినీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం, ఆరోగ్యం టెలికమ్యునికేషన్, బ్యాంకు పాస్‌బుక్, ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డులు, ఆదార్‌కార్డులు, రేషన్ కార్డులు, అంగన్‌వాడి పాఠశాల,ఎల్‌పిజి గ్యాస్ తదితర సౌకర్యాలు కల్పించడానికి ఈ శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. పివిటిజిలకు అవగాహణ కల్పించామని ఈ మౌళిక వసతులు కల్పనపై గిరిజన గ్రామాలు అభివృద్ధిచెందే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య కార్డులు, కుల ధృవీకరణ పత్రాలు విద్యుత్ బిల్లులు, భూ సమస్యలపై ధరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి బండ జీవరత్నం, మెడికల్ అధికారి ఆదిత్యబాను, పిఎస్‌సి గడ్‌పూర్ అధికారి సుధాకర్, పంచాయితీ సెక్రటరి రాజా మల్లయ్య, స్‌సిఆర్‌పిలు రఘునాథం, చందులు, ఉపాధ్యాయులు నారాయణ, గ్యాస్ ఎజెన్సీ అనిల్, అంగన్‌వాడిలు దేవమ్మ, ఆశావర్కర్లు శాంతి, సుధా, గ్రామపంచాయితీ స్పెషల్ అధికారి గిరిజన, గ్రామ పెద్దలు, ఆదివాసలు పాల్గొన్నారు.

## 8వ ఓపెన్ నేషన్స్ తైక్వాండో ఛాంపియన్ షిప్‌కు ఎంపికైన ఆమెచ్యూర్ క్రీడాకారులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**25 నుంచి 27 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగే ఓపెన్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు నిజామాబాద్ ఆమెచ్యూర్ తైక్వాండో క్రీడాకారులు ఎంపికయ్యారని కార్యదర్శి మనోజ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమం కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెసిడెంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పవన్‌కుమార్ విచ్చేసి పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం జాతీయ అంతర్జాతీయ స్థాయికి వెళ్లి మంచి మెడల్ సాధించాలని తెలంగాణకు మంచి పేరు తీసుకరావలని, తైక్వాండో లాంటి క్రీడను ఎంచుకున్న విద్యార్థులు మానసికంగాను, శారీరకంగాను దృఢంగా ఉంటారన్నారు. చదువుల్లో కూడా వారు ముందుంటారని వీరిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కోచ్ మనోజ్‌ను అభినందించారు.

## మార్నింగ్ వాక్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ధర్పల్లి మండల కేంద్రంలో సిపిసాయిచైతన్య ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులు యువతతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించామని సిఐ బిక్షపతి తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా మార్నింగ్‌వాక్ అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐతో పాటు ఎస్ఐలు రామకృష్ణ, రామ్, నాయకులు, యువకులు, సిబ్బంది పాల్గొన్నారు.